



1) ఉరి వేసుకున్న వ్యక్తి పి రాజేష్...2) పి రాజేష్ ఫైల్ ఫోటో

# ఉరి వేసుకుని కార్మికుని ఆత్మహత్య

**మణుగూరు నవంబర్ 3 (విజయం న్యూస్):** సింగరేణి కార్మికుడు తన నివాసంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం రాత్రి పీవీ కాలనీలో జరిగింది. ఇందుకు సంబంధించి మణుగూరు ఎస్సై పురుషోత్తం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని ఏరియా ఆసుపత్రిలో జనరల్ మజ్దూర్ గా పనిచేస్తున్న పి రాకేష్ (32) పివి కాలనీ టి2 833 క్వార్టర్ లో నివాసం ఉంటున్నాడు. బుధవారం భార్యాభర్తల మధ్య జరిగిన ఘర్షణ నేపథ్యంలో మనస్థాపానికి గురైన రాకేష్ రాత్రి తన నివాసం అంటున్న ఇంట్లో ఫ్యాన్ కి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. మృతుని తండ్రి సుదర్శన్ ఫిర్యాదు మేరకు మణుగూరు ఎస్సై బట్టా పురుషోత్తం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమన్నారు.

# సకల జనుల వన భోజనాలు, సామూహిక సత్యనారాయణ వ్రతాలు

### ముఖ్యఅతిథిగా హాజరుకానున్న.. గరికపాటి

**సత్తుపల్లి నవంబర్03 (విజయం న్యూస్):** ప్రసన్న గణపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో కార్తిక సమారాధనలో భాగంగా ఈనెల 20న అన్ని కులాల వారితో సకలజన భోజనాలు,సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ తెలియజేసింది.గురువారం స్థానిక విశ్వశాంతి స్కూల్లో సకల జన కార్తీక సమారాధన సమితి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతం చేయ డానికి సత్తుపల్లి పట్టణంలోని అన్ని కులాలు,ధార్మిక సంస్థలు,స్వచ్ఛంద సంస్థలు,



రాజకీయ పార్టీల ప్రముఖులను ప్రత్యేకంగా కలసి వారి ద్వారా ఆయావర్గాలకు చెందిన మిగిలిన వారందరినీ ఆహ్వానించాలని సమావేశం తీర్మానించింది. పద్మశ్రీ అవార్డు గ్రహీత గరికపాటి నరసింహా రావు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రసంగించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సమావేశంలో నిర్వాహకులు నాయుడు వెంకటేశ్వరరావు,పసుపులేటి నాగేశ్వరరావు, మరిశెట్టి సాంబశివగుప్తా,చింతలపాటి సత్య నారాయణ,దారపునేని నారాయణరావు, హిందూ భక్త ధార్మిక మండలి నిర్వాహకులు కొత్తూరు ప్రభాకర్ రావు,కూసంపూడి శ్రీనివాస రావు,దారా ఏకాదశి మూర్తి,చీమకుర్తి మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రామరావు అన్ డ్యూటీ

### మెగా లోక్ అదాలత్ వినియోగించుకోండి

### యువకులతో సరదాగా కబుర్లు

**కారేపల్లి నవంబర్3 (విజయం న్యూస్):** కారేపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై పి. రామరావు సామాన్యులకు అందుబాటులో ఉంటూ, అనునిత్యం సమస్యల పరిష్కారం కోసం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం తనదైన శైలిలో కృషి చేసుకుంటున్నారు. గురువారం ఉదయం పేరుపల్లి గ్రామంలో ఎస్సై పి.రామారావు గ్రామ ప్రజలు, యువకులతో సరదాగా మాట్లాడుతూ, ముఖ్యంగా యువకులు తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉంటూ చక్కగా చదువుకొని ప్రయోజకులు అవ్వాలని,






చిన్న వయసులో చేడు వ్యసనాలకు అలవాటెట్క జీవితం పాటు చేసుకోకూడదన్నారు. అదేవిధంగా నవంబర్ 11 వ తారీఖున జరిగే మెగా లోక్ అదాలత్‌లో పెండింగ్లో ఉన్న కేసులను ఇరువర్గాల పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, పంచాయతి కార్యదర్శి నిరంజన్, కానిస్టేబుల్ సీతరాములు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన మస్తాన్ ఖాన్

**ఏన్కూరు, నవంబర్ 3(విజయం న్యూస్):** మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామంలో గురువారం కులమతాలకు అతీతంగా 80 మంది అయ్యప్ప స్వాములకు ముస్లిం మైనారిటీ, బతుకమ్మ టీవీ జిల్లా బ్యూరో పఠాన్ మస్తాన్ ఖాన్ బిక్ష ఏర్పాటు చేశారు. హిందూ ముస్లిం భాయి భాయి అని తన ఔనత్యాన్ని చాటుకున్నారు మస్తాన్ ఖాన్. ఈ కార్యక్రమంలో గురు స్వాములు పేలప్రోలు వెంకటేశ్వర్లు, రామిశెట్టి శ్రీనివాసరావు, శ్రీను, రామారావు, తదితరులు పాల్గొన్నారు.





# నూతన కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్

- త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశం

**ఖమ్మం, నవంబర్ 3:** సమీకృత జిల్లా కార్యాలయాల భవన నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ గురువారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పనుల్లో వేగం పెంచి, భవనాన్ని అందుబాటులోకి తేవాలన్నారు. అన్ని గదుల ఫ్లోరింగ్ పనులు పూర్తి అయినట్లు, విద్యుత్ పనులు చివరి దశలో ఉన్నట్లు ఆయన అన్నారు.

తలుపులు, కిటికీల ఏర్పాట్లలో వేగం పెంచా లన్నారు. భవనం వెలుపల లెవలింగ్ పనులు జరుగుతున్నట్లు, ఆర్చ్ కు పెయింటింగ్, ఫినిషింగ్ పనులు కావాల్సి ఉందన్నారు. నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలన్నారు. సబ్ స్టేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేసి, విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సంప్, సెప్టిక్ ట్యాంక్ పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. లిఫ్ట్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆమోదిత కార్యాచరణ మేరకు ప్లాంటేషన్, గ్రీనరీ పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ భవనం వెలుపల, లోపల తిరిగి విద్యుత్ పనులు, ఏసీ, డ్రైనేజీ, నీటి సరఫరా, పార్కింగ్, టైల్స్ పనులను కలెక్టర్ పరిశీలించారు.

కలెక్టర్ తనిఖీల సందర్భంగా మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ అధికారి, సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణా లాల్, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, వాణిశ్రీ, ఆర్ అండ్ బి ఏ ఇ ఇ విశ్వనాథ్, అధికారులు తదితరులు ఉన్నారు.



### గోళ్లపాడు చానల్‌పై అభివృద్ధి, సుందరీకరణ

# పనులు త్వరగా పూర్తి చేయాలి

- అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్,

**ఖమ్మం, నవంబర్ 3:** గోళ్ళ పాడు ఛానల్ పై చేపడుతున్న పలు అభివృద్ధి, సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి తో కలిసి గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రకాశ్ నగర్,





సుందరయ్య నగర్, పంపింగ్ వెల్ రోడ్, మంచికంటినగర్, రంగనాయకులు గుట్ట వరకు కాలి నడకన పనుల పురోగతిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గోళ్లపాడు ఛానల్ ఆధునీకరణ, సుందరీకరణ పనుల్లో భాగంగా పట్టణ ప్రకృతి వనాల అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పంపింగ్ వెల్ రోడ్, రంగనాయకులు గుట్ట, సుందరయ్య పార్క్ ముందు, వెనుక భాగాలలో, దాల్ మిల్ వద్ద మొత్తం 5 పట్టణ ప్రకృతి వనాలు అభివృద్ధి పర్చుతున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి పార్కుల్లో పిల్లల ఆట పరికరాలు, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ లు, రెండు చోట్ల ఫౌంటెన్, గ్రీనరీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. పట్టణ క్రీడా ప్రాంగణాల్లో స్థానిక యువతకు ఆసక్తి గల క్రీడలకు సంబంధించి కోర్టుల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఫెన్సింగ్, లైట్లు, ఆకర్షణీయమైన పచ్చదనంతో తీర్చిదిద్దుతున్నట్లు ఆయన అన్నారు. పనులు చివరి దశలో ఉన్నాయన్నారు. పట్టణ ప్రజలకు ఆహ్లాద వాతావరణానికి, ఆరోగ్య పరిరక్షణకు పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటుతోపాటు, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ల ఏర్పాటు చేసినట్లు, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యాయామం ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమని, దీనికి ఎంతో దూరం వెళ్లాల్సిన అవసరం లేకుండా, అందుబాటులో కాలనీల్లోనే ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాల్వల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నట్లు, పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పార్కుల కిరువైపుల రహదారి నిర్మాణం చేపడతామని ఆయన తెలిపారు. పనుల పూర్తితో ప్రాంతం రూపురేఖలు మారిపోతాయన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

కలెక్టర్ పర్యటన సందర్భంగా కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ మల్లీశ్వరి, మునిసిపల్ ఇంజనీర్లు, అధికారులు తదితరులు ఉన్నారు.

# భూ బకాసురులపై చర్యలు తీసుకోండి

- ఎమ్మార్వో కు సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ వినతి

**కారేపల్లి నవంబర్3 (విజయం న్యూస్):** సింగరేణి మండల సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల నాయకులు, తాహశీల్దార్ కోట రవి కుమార్ నీ కలిసి భాగ్యనగర్ తండా గ్రామానికి చెందిన గిరిజన రైతు భూక్యా తారాచంద్ తండ్రి మున్నా యొక్క




సాగు భూమి ఉసిరికాయపల్లి రెవిన్యూ సర్వే నెం548/25లో ఎకరాల9-22 కలదు. ఈ భూమి కి తారాచంద్ కి తన తండ్రి మున్నా ద్వారా వారసత్వంగా సంక్రమించినది. గిరిజనేత్రుడైన పచ్చిపాల రాములు తండ్రి గురువయ్య, బాదావత్ కమిలి భర్త రాంజీ లు ఇద్దరు ఆక్రమణ కు చేసుకున్నారు. ఇందుకు గాను పచ్చిపాల రాముడు తండ్రి గురవయ్యకు సర్వే నెం.548/37లో ఎకరాలు 23-30 లో ఇల్లందు నుండి కారేపల్లి ఆర్%డ%బి రోడ్డు పక్కన అదేవిధంగా బాధావత్ కమిలి భర్త రాంజీ కి సర్వేనెం.548/15లో ఎకరాలు 10-00 ఇల్లందు నుండి ఖమ్మం వెళ్ళు ఆర్%డ%బి రోడ్డు సీతారాంపురం ప్రాంతంలో కలదు. వీరికి చెందిన భూమికి గుర్రం దుర్గయ్య పట్టేదారుగా ఉన్నారు. వీరిద్దరికీ సంబంధించిన రెవిన్యూ రికార్డులు మీకు సమర్పిస్తున్నాం కావున తమరు పూర్తి స్థాయి విచారణ జరిపి పచ్చిపాల రాములు తండ్రి గురవయ్య, బాధావత్ కమిలి భర్త రాంజీ కబ్జా చేసిన భూమిని, భూక్య తారా చంద్ కు ఇప్పించగలరు. ఈ విషయమై గిరిజన రైతు భూక్య తారాచంద్ జూలై 1 తారీకు న ఖమ్మం జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐటిడిఎ పిఓ లకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని ఖమ్మం ఆర్డిఓకి ఎల్ ఆర్ నెం.ఎ4/1909/2022న లేక ద్వారా తెలియజేశారు.

ఈ విషయమై ఎలాంటి చర్యలు తీసుకో పోవడం వలన రైతు కుటుంబానికి తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కావున. ఈ లేఖ విషయంపై సర్వత్వం చర్యలు తీసుకొని భూక్య తారాచంద్ కుటుంబానికి న్యాయం చేయగలరని సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ సింగరేణి మండల కమిటీ తరపున కోరుతు వినతి పత్రాన్ని నాయకులు ధరావత్ సక్రు, రావుల నాగేశ్వరావు, పుల్లకాని సత్తిరెడ్డి, తాటి పాపారావు లు అందజేశారు.

### గాంధీ మెడికల్ కళాశాలలో సీటు

# దక్కించుకున్న యశస్విని

**కారేపల్లి నవంబర్3 (విజయం న్యూస్):** కారేపల్లి గ్రామానికి చెందిన కోట యశస్వినికి హైదరాబాద్ గాంధీ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు లభించింది. కారేపల్లి గ్రామంలోని కోట రవికుమార్ సృజనా దంపతుల కుమార్తె కోటా యశస్విని ఈ ఏడాది జులైలో నిర్వహించిన ఆల్ ఇండియా నీట్ పరీక్షలకి హాజరై ఆల్ ఇండియా స్థాయిలో 13,573 ర్యాంకు సాధించింది. ఇటీవల నిర్వహించిన కౌన్సిలింగ్లో హైదరాబాదులోని గాంధీ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. యశస్విని పాఠశాల విద్యాభ్యాసం కారేపల్లిలోనే జరిగిందని చిన్నప్పటి నుంచి చదువులో చురుకుగా ఉండి యశస్విని వైద్యురాలిగా కావాలని పట్టుదలతో ఆల్ ఇండియాలోనే 13573 ర్యాంకు సాధించినట్లు తల్లిదండ్రులు పేర్కొన్నారు. కాగా గ్రామీణ స్థాయిలో చదువుకొని ఇంతటి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని యశస్విని మండలంలోని పలువురు అభినందిస్తున్నారు. కాగా యశస్విని తాత కోట సత్యనారాయణ సింగరేణి గ్రామ సర్పంచ్ గా పనిచేసే మన్ననలు పొందారు.



### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఆర్థిక సహాయం

**మణుగూరు /అశ్వాపురం నవంబర్ 3 (విజయం న్యూస్):** అశ్వాపురం మండలంలోని మండలం అమెర్ధ కాలనీ కి చెందిన జెట్టి సాహితీ 17 సం!!లు సిల్కీ సెల్లు అనే వ్యాధితో బాధపడుతూ.ఆమెకు..ప్రతి నెల నెలా బ్లడ్ మార్చుకోవాల్సి వస్తుంది..ఇట్టి విషయం తెలుసుకున్న అశ్వాపురం లయన్స్ క్లబ్ సభ్యులు గురువారం నాడు లయన్స్ క్లబ్ తరుపున 6000/-




రూపాయలు ఆర్థిక సహాయం అందచేసారు.ఈ కార్యక్రమంలో రిజినిల్ చైర్మన్ గంట రమేష్,క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మంతెన రత్నాకర్, కమటం నరేష్ ,డిస్ట్రిక్ట్ కేబినెట్ మెంబర్ సుంకరి సురేందర్,క్లబ్ సభ్యులు సజ్జ శ్రీను,గద్దల రామకృష్ణ,మేకల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### వైద్య ఖర్చులకు సహాయం అందించిన

# జనం కోసం మనం...

**మణుగూరు నవంబర్ 3 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా... మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శ్ నగర్ కు చెందిన రేగళ్ల వెంకట్ తన కుమారుడు రిత్విస్ 10సం"నరాలు, బోన్స్ బలహీనత వల్ల




చేయి సచ్చుబడి మంచానికి పరిమితం అయి వైద్యఖర్చులకు ఇబ్బంది పడుతున్నడు అని తెలిసి స్పందించిన మణుగూరు కు చెందిన జనం కోసం మనం స్వచ్ఛంద సంస్థ వైద్య ఖర్చులకు 10వేల రూపాయలను సహాయంగా అందించారు .ఈ కార్యక్రమంలో సంస్థ పౌండర్ గూడూరు కృష్ణారెడ్డి,సభ్యులు పునాటి పాపయ్య, వేముల భాస్కర్, వారా రామారావు, మల్లెంపాటి వెంకటేశ్వర్లు, బత్తిన సాంబ పాల్గున్నారు .

# మిర్చితోటలను పరిశీలించిన ఉద్యానశాఖ అధికారి ఆకుల వేణు

**ఎర్రుపాలెం నవంబరు03 (విజయం న్యూస్):** మండలంలోని జమలాపురం, గెట్ల గౌరారం, బంజర గ్రామాలలో ఉద్యానశాఖ అధికారి ఆకుల వేణు పత్తి,మిరప పంటలను పరిశీలిం చారు.ఆయన మాట్లాడుతూ.. మిరపపంటకు ప్రస్తుతం పూత,కాపు దశలో ఉన్నదని,ఎండు తెగులు, ఆకుమచ్చ తెగులు,బాక్టీరియా, కొమ్మకుళ్ళు తెగులు గమనించామని తెలిపారు.పత్తి పంట మొదటితీత నుండి రెండవతీ త దశలో గులాబీరంగు పురుగు ఉధృతిని గమనించామని,తగు సూచనల మేరకు నివారణ చర్యలు చేపట్టాలని ఆయా గ్రామా ల రైతులకు సూచించారు.ఈకార్య క్రమంలో రైతులు,తదితరులు పాల్గొన్నారు.






## యాదవ,కురుమ మహాసభకు భారీగా తరలి రావాలి

◆ జడ్పీటిసి చెక్కిలాల పిలుపు

**పెనుబల్లి నవంబరు 03 (విజయం న్యూస్):** గొర్రెల పంపిణీలో నగదు బదిలీ ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ ఈనెల 5వ తేదీన కల్లూరులో జరిగే యాదవ,కురుమ మహాసభను జయప్రదం చేయాలని పెనుబల్లి జడ్పీటిసి చెక్కిలాల మోహన్ రావు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో చెక్కిలాల ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ కల్లూరు,చంద్రుపట్ల రోడ్ల గల రమణ య్య మామిడితోటలో యాదవ,కురుమ మహాసభ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సభకు గొర్రెల ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్,డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం ముఖ్య అతిథులుగా హాజరవుతారని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బుక్క కృష్ణవేణి యాదవ్, ముడుముంతల గంగరాజు యాద వ్,మండల అధ్యక్షులు కర్రి కుటుంబ రావు యాదవ్,కార్యదర్శి కోమటి రవియాదవ్,బోలె సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి నిర్మూలనకై "మేడిదపల్లి" గ్రామంలో అవగాహన సదస్సు

**తిరుమలాయపాలెం, నవంబర్ 3 (విజయం న్యూస్):** తిరుమలయపాలెం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో గురువారం అవినీతిని అంతం చేద్దాం నవ భారతదేశాన్ని నిర్మిద్దామని ఎంపీడీవో జయరాం నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ వరాల శ్రీనివాస్ అన్నారు మేడిదపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో గ్రామ సర్పంచ్ బండ్ల విజయ, ఆధ్వర్యంలో అవినీతి నిరోధక చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అవినీతి ఎక్కడ జరిగిన గ్రామ ప్రజలు వెంటనే స్పందించి అవినీతి నిరోధక శాఖ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ ఆటోమేషన్



విధానాలను ఉపయోగించి అవినీతిని నిర్మూలించడానికి యువత పూనుకోవాలని అవినీతి నిర్ములనకుప్రతీ ఒక్కరు కృషి చేయాలనీ అధికారులు ప్రజా ప్రతినిధులు పారదర్శ కతను పాటించాలని గుర్తుచేశారు అనంతరం పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఇ.రాజారత్నాకర్ ఐ ఆర్ ఎస్ అసిస్టెంట్ కమీషనర్ ,సూపరింటెండెంట్, ఎంపీటీసీ యర్రా పుష్పలత,ఉపసర్పంచ్, ఉపేందర్ రెడ్డి,ఎంపీవో రాజేశ్వరి, ఏపిఒ నరసింహరావు తిరుమలాయపాలెం పంచాయతీ కార్యదర్శి సాలె ఉపేందర్,దేవసుందరం, నాగేశ్వరావు,ఐకేపీ సిబ్బంది పద్మ, రమణ, అంగన్వాడీ టీచర్స్, ఆశవర్కర్స్, గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ముదిరెడ్డి లచ్చిరెడ్డి, వెంకటరామరెడ్డి, బండ్ల సురేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన

**ఏన్కూరు, నవంబర్ 3(విజయం న్యూస్):** రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా, అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. సిసిఐ కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయాలని, గిటుబాటు ధర కల్పించాలని




నాయకులు కోరారు. అధిక వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్న రైతులను ఆదు కోవాలని, ఎకరాకు రూ.20వేల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని కోరారు. అనంతరం తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.వెంకటేశ్వర్లు, ఎస్కే.లాల్ మియా, వీరభద్రం, మరియమ్మ, రాజారత్నం, పుల్లమ్మ, యేసురత్నం, ఏసోబు, తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

◆ మిషన్ భగీరథ తీరుపై అసంతృప్తి

◆ ఎక్కువమంది ప్రజాప్రతినిధులు గైర్హాజరు

**ఏన్కూరు నవంబర్ 3( విజయం న్యూస్):** ఏన్కూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతి ధులు అధికారులు దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తుంటారు. అయితే ఈ సమావేశాలు రాను రాను మొక్కుబడిగానే సాగుతున్నాయి అధికారుల సైతం సరైన శ్రద్ధ తీసుకోవడం లేదు. తాజాగా జరిగిన సమావేశం కూడా అంతంతమాత్రంగానే జరిగింది. 25 మంది సర్పంచులకు గాను కేవలం ముగ్గురు మాత్రమే హాజరయ్యారు. 10 మంది ఎంపీటీసీలకు గాను ఐదుగురు మాత్రమే వచ్చారు. కొన్ని శాఖల అధికారులకు




గాను క్రింది స్థాయి సిబ్బంది హాజరయ్యారు. గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో భగీరథ అధికారుల తీరుపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. వారం రోజులుగా భగీరథ నీళ్లు నిలిచిపోవడంతో త్రాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడ్డారని అధికారులు సకాలంలో స్పందించడం లేదని సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సూర్య తండాలో ట్యాంకు నీరు ఎక్కటం లేదని అన్నారు. అర్హులైన వారికి ఆసరా పెన్షన్లు రాకుండా అనర్హులకు వస్తున్నాయని సభ్యులు ఆరోపించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను బాగు చేయించాలని ప్రజాప్రతినిధులు కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, జడ్పిటిసి బాదావత్ బుజ్జి, ఎండిఓ అశోక్, తాహసిల్దార్ ఖాసిం, తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీబీ చైర్మన్‌ను సన్మానించిన సొసైటీ పాలకవర్గం

◆ రైతు బిడ్డల చదువుకు విరివిరిగా రుణాలు

◆ సొసైటీల ద్వారా ఏజన్సీలో అధిక రుణాలు

◆ మొండి బకాయిల వసూళ్లకు జప్తులు- డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం

**కారేపల్లి నవంబర్3 (విజయం న్యూస్):** ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా రైతు బిడ్డల విదేశాల చదవులకు విరివిరిగా రుణాలు అందించినట్లు డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం అన్నారు. గురువారం కారేపల్లి డీసీసీబీ బ్యాంకును తనిఖీ చేశారు. బ్యాంకు మేనేజర్, సొసైటీ సీఈనో, పాలకవర్గం సభ్యులతో రుణాల పై సమీక్షించారు. ఈసందర్భంగా చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ 750 రైతు బిడ్డలకు డీసీసీబీ ద్వారా విదేశాల్లో చదువులకు విద్యారుణాలను ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఏజన్సీ ప్రాంతాల్లో మార్టిగేట్ సమస్యతో డీసీసీబీ ద్వారా తక్కువ రుణాలు అందుతున్నాయని, దీనిని అధికమించటానికి సొసైటీల ద్వారా పంట రుణాలను అధికంగా అందిస్తున్నట్లు తెలిపారు. డీసీసీబీకి టెస్కాబ్ రూ. 618 కోట్లు ఇచ్చిందని వాటికి డీసీసీబీ తన నిధులను కలుపుకోని రూ.1038 కోట్లు రైతులకు వివిధ రూపాలలో రుణాలుగా అందించటం జరిగిందన్నారు. సంఘాలు బలోపేతం చేయాలంటి పాలకవర్గ సభ్యులు సిబ్బంది సమిష్టిగా పని చేయాలని



సూచించారు.

రైతుల నుండి రుణాలు వసూళ్ల చేయటం ద్వారా మరింత రుణపరపతికి ఆస్కారం ఉంటుందన్నారు. రుణాల వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టటం జరుగుతుందన్నారు. మొండి బకాయిల వసూళ్లకు జప్తులు సైతం వెనకాడేది లేదన్నారు. సోసైటీలు రుణాలు, పెర్టిలైజర్ అమ్మకాలపైనే కాకుండా పరపతేతర వ్యాపారాలు నిర్వహించాలన్నారు. సంఘాలు బతకాలి, రైతులు అభివృద్ది చెందాలంటే ఇరువురి మధ్య సమన్వయం ఉండాలన్నారు. సోసైటీలు రైతుల వద్ద నుండ డిపాజిట్ల సేకరణ, బంగారుతాకట్టు రుణాలు, ఇతర వ్యాపారాలు నిర్వహించుకోవచ్చ న్నారు.

డీసీసీబీ ద్వారా సబ్సీడీ రుణాలను కూడా అందిస్తుందని కోళ్లఫారం, ఇటుక బట్టీ, కారం మిల్లు, వాటర్ ప్లాంట్ వంటివి పెట్టుకోవచ్చ న్నారు. చిన్నా వ్యాపారులకు రూ.50 వేలు ముద్ర లోన్లు ఇచ్చా మన్నారు. అనంతరం చైర్మన్‌ను సొసైటీ పాలకవర్గ సభ్యులు, డీసీసీబీ, సొసైటీ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి డీసీసీబీ మేనేజర్ రాంపూడి నర్సింహరావు, సొసైటీ సీఈవో బల్లు హన్మంతరావు, సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు, డైరక్టర్లు అడ్డ గోడ ఐలయ్య, మర్పకట్ల రోషయ్య, బానోత్ హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.

## నాగినేనిప్రొలు రెడ్డిపాలెం బి.అర్.ఎస్. గ్రామ యువజన కమిటీ ఎన్నిక

◆ యువజన కమిటీ అధ్యక్షుడి గా సానికొమ్ము రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అవినీడి రోహిత్ చౌదరి ఎన్నిక

**బూర్గంపహాడ్, నవంబర్ 03(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల%శీ% మండల యువజన ప్రధాన కార్యదర్శి ఎడమకంటి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన, మండల యూత్ అధ్యక్షులు గోనెల నాని,మండల అబ్జర్వర్ ఇన్చార్జ్ హర్ష నాయుడు ఆధ్వర్యంలో జరిగిన యువజన కమిటీ సమావేశంలో సానికొమ్ము రామచంద్రారెడ్డిని గ్రామ యువజన కమిటీ అధ్యక్షుడిగా అలాగే ప్రధాన కార్యదర్శిగా అవినీడి రోహిత్ చౌదరి అలాగే సెక్రటరీగా చెంచలపు శ్రీకాంత్, ఐదుగురు వైస్ ప్రెసిడెంట్లుగా

బాదావత్ శంకర్,బొంత కిషోర్ ముదిగొండ సాయికిరణ్, ఉప్పరపల్లి మోహన్, దేపంగి శ్రీనివాస్ అలాగే జాయింట్ సెక్రటరీగా బానోత్ విజయ్,పోతినేని చందు,కొండపల్లి రాకేష్ , మద్దిబోయిన కార్తీక్,గోడేటి సుధాకర్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కందికొండారెడ్డి, కాటం శ్రీనివాస్ రెడ్డి,సోమున వనీత్ రెడ్డి,తూర్పాక శ్యామ్,అలాగే అడ్వైజరీ కమిటీగా ఎడమకంటి మణికంఠ రెడ్డి,బానోత్ భాస్కర్, దారా దినేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్య



క్రమానికి ముఖ్య అధ్యక్షులుగా మండల యువజన విభాగం ఇంచార్జ్ హర్ష నాయుడు మండల యువజన అధ్యక్షులు గోనెల నాని ఆధ్వర్యంలో ఖాదర్ మండల యువ నాయకులు సారెడ్డి అశోక్ రెడ్డి సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ లక్ష్మీ చైతన్య రెడ్డి ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినారు.ఈ కార్యక్రమంలో మండల మండల తెరాస అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి,రైతు సమన్వయ మండల అధ్యక్షుల బిజ్జం శ్రీనివాస్ రెడ్డి,మండల వైస్ ప్రెసిడెంట్ మొండెద్దుల వెంకటేశ్వర రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు కాటం వెంకటరామిరెడ్డి,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో యువత అధిక సంఖ్యలో పాల్గొని వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## గ్రామ పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

**కనీస వేతనాలను 26 వేలుగా సవరించి అమలు చేయాలి - ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి.**

**మణుగూరు నవంబర్ 3(విజయం న్యూస్):** గ్రామపంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని, పెరిగే ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను 26 వేలుగా సవరించి అమలు చేయాలని ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్, ఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం మణుగూరు ఎండివో కార్యాలయంలో వినతిపత్రం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ కష్ట ఫలితం వల్ల ఈనాడు పల్లెలన్నీ పరిశుభ్రంగా ఉంటూ, అభివృద్ధి బాటలో పయనిస్తూ రాష్ట్రానికి మంచి పేరు తెస్తున్నప్పటికీ, చట్ట ప్రకారం వారికి వేతనాలు అమలు కావడం లేదన్నారు. అతి తక్కువ వేతనాల వల్ల వారి కుటుంబాలు జీవించడమే కష్టంగా ఉన్నది అని, ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్నారని,




గ్రామపంచాయతీ కార్మికులు పనిచేస్తూ చనిపోయిన ఏ ఒక్కరికి ఇన్సూరెన్స్ కానీ గ్రాడ్యూటీ గానీ అమలు కావడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పిఆర్సి ప్రకారం 30% ఫిట్మెంట్ గ్రామ పంచాయతీ వర్కర్లకు వర్తింప చేయలేదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యల మీద దృష్టి పెట్టి పెరిగే ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను 26,000 గా సవరించి అమలు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, పని భారం తగ్గించి, అదనపు సిబ్బందిని నియమించాలని, సామాజిక భద్రత కల్పించాలని, పి ఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పిఆర్సి ప్రకారం 30% ఫిట్మెంట్ గ్రామ పంచాయతీ కార్మికులకు వర్తింపజేయాలని, కనీస వేతనాల 68 జీవోలను వెంటనే విడుదల చేయాలని, విడుదల చేసిన 5 జీవోలు 21 నుంచి 25 లను వెంటనే రాజపత్రం ముద్రించాలని, ప్రమాద మరణానికి 10 లక్షలు, సహజ మరణానికి ఐదు లక్షలు భీమా పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఎండీ. గౌస్, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు డి. వీరభద్రం, ఎం. నాగార్జున, ఎం. నరసింహారావు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ రోడ్లపై త్వరలో ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు

◆ ఫలించిన మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్ కృషి

**(హైదరాబాద్-విజయంన్యూస్):** హైదరాబాద్‌లోని ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త. త్వరలో ఐకానిక్ డబుల్ డెక్కర్ బస్సులు హైదరాబాద్ రోడ్లపై చక్కర్లు కొట్టనున్నాయి. ఈసారి ఎలక్ట్రిక్ రూపంలో డబుల్ డెక్కర్ బస్సులు ప్రయాణికులకు సేవలు అందించనున్నాయి. హైదరాబాద్ అంటే చార్మినార్, గోల్కొండ, హుస్సేన్ సాగర్ మాత్రమే కాదు. డబుల్ డెక్కర్ బస్సులు కూడా గుర్తొస్తాయి. 1990వ దశకంలో పుట్టినవారు డబుల్ డెక్కర్ బస్సుల్లో తిరిగిన జ్ఞాపకాలను ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు. మళ్లీ హైదరాబాద్ రోడ్లపైకి డబుల్ డెక్కర్ బస్సుల్ని తీసుకురావాలన్న డిమాండ్ చాలాకాలంగా ఉంది. సిటీలో మళ్లీ డబుల్ డెక్కర్ బస్సుల్ని తిప్పాలంటూ మంత్రి కేటీఆర్‌ను ట్విట్టర్‌లో నెటిజన్లు రిక్వెస్ట్ చేస్తూనే ఉంటారు. హైదరాబాద్‌లో మళ్లీ డబుల్ డెక్కర్ బస్సుల్ని తిప్పుతామని కేటీఆర్ హామీ కూడా ఇచ్చారు. అందుకు అనుగుణంగా ప్రణాళికలు ప్రారంభించాలని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ను కోరారు. హైదరాబాద్‌లో మళ్లీ డబుల్ డెక్కర్ బస్సుల్ని తిప్పేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ చర్యలు ప్రారంభించింది. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్ని నడపనుంది. అద్దెకు తీసుకొని వీటిని నడిపేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. సిటీలో మూడు వేర్వేరు రూట్లలో 10 ఇ-డబుల్ డెక్కర్ బస్సుల్ని అద్దెకు తీసుకొని నడపనుంది. ఇందుకు సంబంధించిన టెండర్‌ను మరో వారంలో ఆహ్వానించనుంది టీఎస్ఆర్‌టీసీ. అద్దె ప్రాతిపదికన ఈ బస్సులను నడపడానికి ఆసక్తి ఉన్న కంపెనీలు తమ బిడ్‌లను నమోదు చేసుకోవాలని టీఎస్ఆర్‌టీసీ ఆహ్వానించనుంది. బిడ్ గెలుచుకున్న కంపెనీ ఈ బస్సులను అద్దె ప్రాతిపదికన ఇచ్చేందుకు టీఎస్ఆర్‌టీసీతో ఒప్పందం చేసుకుంటుంది. ఆ కంపెనీకి టీఎస్ఆర్‌టీసీ అద్దెను ఫిక్స్‌డ్‌గా చెల్లిస్తుంది. ఛార్జీలు, రూట్లు లాంటి నిర్ణయాలన్నీ టీఎస్ఆర్‌టీసీ




తీసుకుంటుంది. ప్రస్తుతం నష్టాల్లో ఉన్న ఆర్టీసీ ప్రయాణికుల రద్దీని పెంచి లాభాల వైపు పరుగులు తీసుకేందుకు టీఎస్ఆర్‌టీసీ అనేక చర్యల్ని తీసుకుంటున్న సంగతి తెలిసిందే. పెద్దమొత్తంలో డబ్బు ఖర్చుపెట్టి బస్సుల్ని కొనకుండా అద్దెకు తీసుకొని నడపడం ద్వారా భారాన్ని తగ్గించుకుంటుంది. ఇక ఇ-డబుల్ డెక్కర్ బస్సుల్ని ఏ రూట్‌లో నడపాలన్నదానిపై ఇప్పటికే ఆర్టీసీ అధికారులు అధ్యయనం జరిపారు. హైదరాబాద్‌లో పలు చోట్ల ఫ్లైఓవర్లు ఉన్న సంగతి తెలిసిందే. ఫ్లైఓవర్లతో ఇబ్బంది లేని రూట్‌లోనే ఇ-డబుల్ డెక్కర్ బస్సులు తిరిగే అవకాశం ఉంది. ప్రస్తుతానికి మూడు రూట్‌లు ఫైనలైజ్ చేశారని వార్తలొస్తున్నాయి. పటాన్‌చెరు-కోటి,




జీడిమెట్ల-సీబీఎస్, అఫ్జల్‌గంజ్-మెహదీపట్నం రూట్‌లో ఇ-డబుల్ డెక్కర్ బస్సులు తిరిగే అవకాశాలున్నాయి. ఇక ముంబైలో ఇప్పటికే ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు తిరుగుతున్నాయి. స్విచ్ మొబిలిటీ 22 మోడల్ బస్సుల్ని ముంబైలో ప్రజా రవాణా కోసం తిప్పుతున్నాయి. ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్ని ఇండియాలోనే డిజైన్ చేసి తయారు చేయడం విశేషం. బృహణ్ ముంబై ఎలక్ట్రిక్ సప్లై అండ్ ట్రాన్స్‌పోర్ట్ ఆధ్వర్యంలో ఈ బస్సులు నడుస్తున్నాయి.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు, నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు,
నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక
ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో
పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు
అసక్తి గల వారు సంప్రదించగలరు.
ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి,
జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి,
పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట,
భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్,
దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం,
ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.